

నడిగూడెం: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చంద్రయ్య

## మంత్రి కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

నడిగూడెం, నవంబరు 21: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపు కోసం బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు(కేటీఆర్) నిర్వహిస్తున్న రోడ్‌షోను విజయవంతం చేయాలని ఎంపీపీ యాతాకుల మధుబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. అలాగే నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య మాట్లాడుతూ కేటీఆర్ రోడ్‌షోకు కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని అన్నారు. బొల్లం మల్లయ్య యాదవ్ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. సీఎం కేసీఆర్ రైతులు, ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బోనగిరి ఉపేందర్, మేకల గంగరాజు, దున్నా సుధాకర్, రఫీ, రవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జగదీశ్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువాలని..



మోకాళ్లపై పెద్దగట్టు ఎక్కుతున్న సతీశ్

- మోకాళ్లపై పెద్దగట్టు లింగమంతుల స్వామిని దర్శించుకున్న సతీష్

ఆత్మకూర్.ఎస్, నవంబర్ 21 : మంత్రి జగదీశ్‌రెడ్డి భారీ మెజా ర్టీతో గెలువాలని మండలంలోని మిడతనపల్లికి చెందిన అవుటు సతీశ్ మోకాళ్లపై పెద్దగట్టు ఎక్కి మంగళవారం లింగమంతుల స్వామిని దర్శించుకున్నారు. సీఎం కేసీఆర్ మరోమారు సీఎం కావాలని, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ మోకాళ్లపై పెద్దగట్టు ఎక్కినట్లు సతీశ్ తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముక్కుడుదేవులపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కొమర మల్లు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానదికి తగ్గిన నీటి ఉధృతి

మఠంపల్లి, నవంబర్ 21: మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల కృష్ణా నది ప్రహ్లాదఘాట్, మార్కండేయ ఘాట్‌లు నీటి ఉధృతి తగ్గింది. దీంతో ఆయా ఘాట్లు బయట పడ్డాయి. ఈ సందర్భంగా దేవాలయ అధికారులు మాట్లాడు తూ పులిచింతల ప్రాజెక్టులో 44టీఎంసీల నీటిని నిలువ చేసినందుకు గత ఐదేండ్లుగా ఘాట్లు మూసివేసినట్లు తెలిపారు. కాగా నీటి ఉధృతి తగ్గడంతో కార్తీక మాసం సందర్భంగా దీపాలు వదిలేందుకు భక్తులను అనుమతిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని వారు కోరారు.



కృష్ణానదికి నీటి ఉధృతి తగ్గడంతో బయట పడిన ఘాట్

## ఎమ్మెల్యే భగత్ గెలుపు కోసం ముమ్మర ప్రచారం

నిడమనూరు/ త్రిపురారం, నవంబర్ 21: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు మండలాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం నిడమనూరు, త్రిపురారం మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేపట్టాయి. పాత తాలూకా కేంద్రమైన నిడమనూ రు అభివృద్ధి ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, బూత్ కమిటీ ఇన్‌చార్జి నల్లబోతు వెంకటేశ్వర్లు అన్నారు. త్రిపురారం మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో సర్పంచ్ కలగాని శ్రవణ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కావేటి రాము, గన్నెపాక లక్ష్మణ్, చలిచీమల జాన్సన్, పేలపూడి శ్రీను, కాళె మస్తాన్‌రావు, మంగినపల్లి మల్లయ్య, బాలగోని మారయ్య, దర్శనం రాజు, బోయినపల్లి శ్రీకాంత్, గుండు గణేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బొడ్డు సాయిలు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను నమ్మొద్దు

- 50 ఏండ్లు అధికారమిస్తే చేసిందేమీ లేదు
- హుజూర్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి చేరికలు



హుజూర్‌నగర్: గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, నవంబర్ 21: కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న బూటకపు గ్యారెంటీలను ప్రజలు నమ్మొద్దని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మఠంపల్లి మండలం బక్కమంతుల గూడెం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు, గరిడేపల్లి మండలం అప్పన్నపేట నుంచి సీపీఎంకి చెందిన 21 కుటుంబాలు , టీడీపీ, కాంగ్రెస్ నుంచి 10 కుటుంబాలు బీఆర్ఎస్‌లోకి చేరాయి. పార్టీలో చేరిన వారిలో అమరవపు గురవయ్య, లక్ష్మమ్మ, బిక్షం, వెంకటయ్య, పశ్య అంజన్‌రెడ్డి, పశ్య సత్యనారాయణరెడ్డి, ఆంజనేయులు, నాగయ్య, బాలసైదులు ఉన్నారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సైదిరెడ్డి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి మాట్లాడుతూ యాభై ఏండ్లు కాంగ్రెస్‌కు అధికారమిస్తే ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పేద వర్గాల మేలు కోసం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకు మేలు జరిగిందన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గం అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి జోరుగా చేరికలు కొనసాగుతున్నాయన్నారు. నేరేడుచర్ల : బీఆర్ఎస్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇనపాల పిచ్చిరెడ్డి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లోకి చేరారు.

### మైనార్టీ సంక్షేమ పథకాల కరపత్రం ఆవిష్కరణ..

నేరేడుచర్ల : ముస్లిం మైనార్టీలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో రూపొందించిన కరపత్రాలను స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ ఇన్‌చార్జి మన్సూర్ అలీ, హమీద్, కౌన్సిలర్లు బాషా, షహనాజ్, కరీముల్లా, హుస్సేన్, బాజివుల్లా, షఫీ, సాదిక్ అలీ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే సైదిరెడ్డికి నాయీ బ్రాహ్మణుల మద్దతు

హుజూర్‌నగర్, నవంబర్21: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి నాయీ బ్రాహ్మణులు తమ మద్దతును ప్రకటించారు. మంగళవారం నాయీ బ్రాహ్మణ సేవా సంఘ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ప్రభుత్వం వారి ఉపాధి కోసం మోడరన్ సెలూన్ల కోసం 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సైదిరెడ్డిని వారు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు సుతారి శ్రీనివాసరావు, శిల్ప శ్రీనివాస్, సైదేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని సన్మానిస్తున్న నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు

# కాంగ్రెస్‌తో యమ డేంజర్

నల్లగొండ ప్రతినిధి, నవంబర్21(నమస్తే తెలంగాణ): మంత్రి జగదీశ్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన సూర్యాపేట ప్రజాఆశీర్వాద సభలో కాంగ్రెస్ పాపాలను తూర్పారా పట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ ఆగడాలతో జరిగిన నష్టాన్ని వివరిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సూర్యాపేటకు, తుంగతుర్తికి నీళ్ల రాకుండా నాలుగు దశాబ్దాలు పెండింగ్ పెట్టిందే కాంగ్రెస్ పార్టీ. కరెంటు లేక, మంచినీళ్లు లేక సాగునీళ్లు రాక అంతా గందరగోళంగా ఉండేదని ఆనాటి కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తి చూపారు. తెలంగాణ తెచ్చుకున్నాక రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నీళ్లివ్వాలనుకున్నం. ఇప్పుడు సంవత్సరంలో పది నెలలు కాల్వల నిండుగా పారుతున్నయ్. కాళేశ్వరం, మూసీ ద్వారా నీళ్లు తెచ్చుకున్నాం. కాంగ్రెసోళ్లు ముక్కుపిండి నీటి శిస్తూ వసూలు చేస్తే దాన్ని రద్దు చేసి ఇప్పుడు ఉచితంగానే నీళ్లుస్తున్నామని సీఎం కేసీఆర్ వివరించారు. సూర్యాపేట ప్రజలు హైదరాబాద్ మోరీలలోని మురికినీళ్ల పాపం ఎవరిదీ? ఇదే జిల్లాల్లో మునుగోడు దేవరకొండల్లో ఫ్లోరైడ్ నీళ్లు తాపించి 1.50లక్షల మంది బతుకులు ఆగం చేసిందీ ఎవరూ? ఇదంతా కాంగ్రెస్ నేతల పుణ్యమే కదా అని ప్రశ్నించారు. వీళ్లు కనీసం మంచి నీళ్ల ఎందుకు ఇవ్వలేదో ప్రజలు మరోసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. డబ్బు మదం, అహంకారం. కాంగ్రెస్ నాయకులు అహంకారంతో అడ్డం పొడుగు మాటలు మాట్లాడుతున్నారు. నిన్న రాజగోపాల్‌రెడ్డి మాట్లాడిండు.. నిన్న నకిరేకల్ పోతే చెప్తున్నరు. మేము గెలిచిన తెల్లారి బిడ్డా మిమ్మల్నందర్నీ రోడ్డు మీద పండబెట్టి తొక్కుతామని రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతుండు. ఈ డబ్బు మదం ఉన్నోళ్లు... అహంకారం ఉన్న వీళ్లేనే నల్లగొండ శాసకులు అని మండిపడ్డారు. కమ్యూనిస్టు ఉద్యమాలు నడిపిన గడ్డ. భీంరెడ్డి నర్సింహారెడ్డి లాంటి మహనీయులు పని చేసిన గడ్డ. ఈ గడ్డ మీద ఈ కాంగ్రెస్ దుర్మార్గుల ఆగడాలేందో ప్రజలు ఆలోచించి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్‌తో పెద్ద ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను గోల్‌మాల్ చేయడమే తప్పా. వారి బాధలు ఎప్పుడైనా పట్టించుకున్నారా.. అని మండిపడ్డారు. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నేతలు ఎన్నడూ నీళ్ల కోసం కొట్లాడలే. ఈ దద్దమ్మలు 50 ఏండ్లు మనల్ని ఎండబెట్టింది నిజం కాదా అని అన్నారు. ఇవన్ని గమనంలోకి తీసుకొని దరిద్రపు కాంగ్రెస్‌ను గంగలో పడేసి ఉమ్మడి నల్లగొండలో 12 స్థానాల్లో గులాబీ జెండా ఎగరవేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.డబ్బు కట్టల మదమున్నోడిని కోట్ల విలువ చేసే మీ ఓటుతో దెబ్బ కొట్టాలని కోరారు. కాంగ్రెస్ వచ్చేది లేదు సచ్చేది లేదు. అంత ఒట్టిదే గ్యాస్‌మళ్ళా పోయిన సారి కంటే ఇంకో మూడునాలుగు సీట్లు ఎక్కువతోనే 100 శాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తది అని కేసీఆర్ ఢంకా బజాయించి చెప్పారు.

### నేడు కేటీఆర్ రోడ్‌షోలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షోలు బుధవారం ఉన్నాయి. మునుగోడు నియోజకవర్గంలో ఉదయం 11 గంటలకు, నాగార్జునసాగర్‌లో మధ్యాహ్నం ఒంటి గంటకు, కోదాడలో మధ్యాహ్నం 3 గంటలకు కేటీఆర్ రోడ్‌షోల్లో పాల్గొననున్నారు. కేటీఆర్ రోడ్‌షోల విజయవంతం కోసం పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం కల్పిస్తున్నాయి. కేటీఆర్ రోడ్‌షోలతో పార్టీ శ్రేణులు, యువతలో జోష్ రానుంది.

### సభలన్నీ సూపర్ సక్సెస్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత నెల 16న భువనగిరితో మొదలైన ప్రజాఆశీర్వాద సభలు మంగళవారం సూర్యాపేటలో ముగిశాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సభలన్నింటికీ ఊహించినదాని కంటే ఎక్కువ సంఖ్యలో జనం తండోపతండాలుగా తరలొచ్చారు. ఈ సభల్లో కేసీఆర్ ప్రసంగం కూడా జిల్లా ప్రజలను ఆలోచనలో పడేసింది. 50 ఏండ్లు ఏమీ చేయలేని కాంగ్రెస్ కొత్తగా ఏదో చేస్తుందని ప్రజలు మోసపోవద్దని హెచ్చరించారు. కరెంటు, రైతుబంధు, ధరణి పథకాలను సైతం కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకపోతుందని మండిపడ్డారు. ఇప్పటికే అమలువుతున్న పథకాలు కొనసాగాలన్నా.. వాటి లబ్ధి ప్రజలకు చేరాలన్నా బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కేసీఆర్ ఇచ్చిన పిలుపునకు ఉమ్మడి జిల్లాలో ప్రజల నుంచి మంచి కనిపించింది.